TIMES OF VARTHA (24-03-24)f_times of varha main (13-2).qxd 3/24/2024 6:26 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | ఆదివారం, 24 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 259 | పేజీలు 06 | వెల : 6/-


## బీసీలకు కోమటిరెడ్డి బ్రదర్స్ టికెట్ ఇప్పించి గెలిపించుకుంటారా..?

# మాట నిలుపుకుంటారా?



- రాజగోపాల్‌రెడ్డి ప్రకటన అనంతరం తెరపైకి వచ్చిన బీసీ నాయకులు
- హెూలీ పండుగ తర్వాత భువనగిరి సీటు పీఠముడి వీడేనా?

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి తమ అభ్యర్థులను వివిధ రాజకీయ పార్టీలో తమతమ అభ్యర్థులను ఆచితూచి ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. ముందస్తుగా కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తమ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను ఇటీవల కాలంలో ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి ప్రతిపక్షంగా మారిన బిఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్‌ను శనివారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేసీఆర్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించడంలో మల్ల గుల్లాలు పడుతున్న తరునాన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన భార్య జ్యోతి భువనగిరి బరిలో ఉండటం లేదని ప్రకటించడమే గాక బీసీ అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటిస్తే తాను గెలిపించుకుంటానని ప్రకటించి క్యాడర్ ను విస్మయపరిచారు. అంతేగాక అధిష్టానం ఆదేశిస్తే తాను బరిలో ఉంటారని ప్రకటించి పార్టీ నాయకత్వాన్ని ఆలోచింపజేశారు.

### అధిష్టానం ఆదేశిస్తే బరిలో ఉంటాం అంటున్న బీసీ నేతలు..


వి.హనుమంతరావు


చెవిటి వెంకన్న


పున్న కైలాస్ నేత


పోత్నాక్ ప్రమోద్ కుమార్


తంగల్లపల్లి రవి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తమ్ముడు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి తమ భార్య తప్పుకుంటుందని ప్రకటించగానే భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ జెండా మోస్తూ ఎటువంటి పదవులకు ఆశించకుండా కాంగ్రెస్ పార్టీ లాయలిస్టులుగా పేరు తెచ్చుకున్న వారు తమకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయ కత్వం తమ అభ్యర్థనలను పరిగణలో తీసుకొని బరిలో ఉండమని ఆదేశిస్తే, పార్టీ ఆదేశాల మేరకు బరిలో ఉంటామని వారి వారి అభిప్రాయాలను ప్రకటించారు. శుక్రవారం మునుగోడులో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించిన మేరకు బీసీ అభ్యర్థిని ఎటువంటి భేషజాలాలకు పోకుండా గెలిపించుకుంటానని అభయ హస్తం ఇచ్చినట్లయితే మునుగోడుకు చెందిన పొన్న కైలాస్ నేత పద్మశాలి, తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన చెవిటి వెంకన్న యాదవ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలైన పోత్నాక్ ప్రమోద్ కుమార్, సీనియర్ నాయకులు తంగల్లపల్లి రవికుమార్లు భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ నుండి జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భారీలో ఉండేందుకు సంసిద్ధతను వ్యక్తపరుస్తున్నారు.

ఇది ఇలా ఉండగా..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు ఖమ్మం ఎంపీ టికెట్‌ను ఆశిస్తున్న విషయం తెలిసిందే. ఒకవేళ అధిష్టానం ఖమ్మం కాకుండా తనను భువనగిరి బీసీ అభ్యర్థిగా బరిలో దిగమని అధిష్టానం ఆదేశిస్తే తాను అందుకు సిద్ధమేనని అన్నట్లు తెలిసింది. గత నాలుగు దశాబ్దాలుగా అగ్ర నేతలు కన్నెర్రతో పార్టీకి దూరమైన కాంగ్రెస్ బిసి నేతలు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ నంతరం కాంగ్రెస్ పార్టీకి నేతృత్వం వహించిన సీనియర్ నాయకుల అడుగుజాడల్లో కాంగ్రెస్ జెండా మోస్తూ ప్రచార కార్యక్రమంలో తమ జీవితాలను అంకితం చేశారు. రాజకీయ పదవుల పందారం సమయాల లో అగ్రవర్ణాలకు చెందిన నాయకులు బిసి నాయ కులు రాజకీయంగా ఎదగకుండా కన్నెర్ర చేయడంతో గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ ఎటువంటి పదవులకు నోచుకోని పార్టీసీనియర్ నాయ కులు పార్టీకి దూరమైన సంఘటనలు కోకకోల్లాలు. అందులో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పుల్లంల వెంకట నారాయణ గౌడ్, సుంకరి మల్లేశం గౌడ్, డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్, బూడిద బిక్షమయ్య గౌడ్, తిప్పర్తి దండు సైదులు, రాపోలు దత్త గణేష్, వంగాల స్వామి గౌడ్, పంజాల జైహింద్ గౌడ్, పల్లె శ్రీనివాస్, యాదగిరిగుట్ట చెందిన పలుగు శ్రీనివాస్, రాపోలు జయప్రకాష్, లతో పాటు మరెందరో బీసీ సీనియర్ నాయకులు జాతీయ కాంగ్రెస్ పార్టీకి దూరమై వివిధ రాజకీయ పార్టీలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో అగ్రవర్ణాలు, వెనుకబడిన వర్గాల మధ్య వర్గ పోరు ఇప్పటికీ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఏదేమైనప్పటికీ ఉమ్మడి నల్గొండ జిల్లాలో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎటువంటి రాజకీయ అవకాశాలు దొరకకపోవడంతో పార్టీలో కొనసాగుతున్న సీనియర్ నేతలు ఎందరో. మరెందరో రాజకీయ క్రీడలలో బలై బలిపీటమెక్కిన బీసీ నేతలు ఎందరో?

## 9-12 సీట్లలో గెలుపు మనదే



- కేటీఆర్, హరీశ్‌తో భేటీలో కేసీఆర్
- లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

లోక్‌సభ ఎన్నికల్లో 9 నుంచి 12 స్థానాల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని పార్టీ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సమావేశమై కవిత అరెస్టు, ఢిల్లీ పరిణామాలను వివరించారు. దీంతో పార్టీపరంగా చేయాల్సిన న్యాయ, రాజకీయ పోరాటంపై కేసీఆర్ వారికి దిశానిర్దేశం చేశారు. అనంతరం రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్, బీజేపీ ఎత్తుగడలపై చర్చించారు. పోటీ చేసే పార్టీ అభ్యర్థుల ఎంపిక పూర్తయినందున అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. బీఆర్ఎస్ లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీ అమలు చేస్తున్న ఎత్తుగడలను విశ్లేషించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కనీసం 12 నుంచి 14 స్థానాల్లో బీఆర్ఎస్ ప్రధాన ప్రత్యర్థిగా ఉంటుందని అంచనా వేసిన కేసీఆర్.. 9 నుంచి 12 స్థానాల్లో బీఆర్ఎస్‌కు గెలుపు అవకాశాలు ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. సామాజిక కోణంలో అభ్యర్థుల ఎంపిక సంతృప్తికరంగా ఉందని, ఈ పరిస్థితుల్లో పార్టీ యంత్రాంగం పకడ్బందీగా పనిచేసేలా ప్రణాళికలతో ముందుకు వెళితే విజయం సాధించవచ్చని నేతలు భావించినట్లు సమాచారం.

### బహిరంగ సభలకు కేసీఆర్..

లోకసభ నియోజకవర్గాలవారీగా రెండు లేదా మూడు బహిరంగ సభలకు కేసీఆర్ హాజరు కావాలని ఈ భేటీలో నిర్ణయించారు. బస్సు యాత్ర సాధ్యాసాధ్యాలపై చర్చ జరిగింది. సభలు,

మిగతా 6లో..

## కవితకు మరో మూడు రోజుల కస్టడీ



- ఇంటి భోజనం, కుటుంబ సభ్యులు కలిసేందుకు కోర్టు అనుమతి
- బెయిల్ పిటిషన్ దాఖలు కవితకు మరో మూడు రోజుల కస్టడీ

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణం మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు రౌస్ ఎవెన్యూ కోర్టు ఈడీ కస్టడీని మరో మూడు రోజులు పొడిగించింది. ఈనెల 26న ఉదయం 11 గంటల లోపు తిరిగి కోర్టు ముందు హాజరు పరచాలని స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా ఆదేశాల్లో పేర్కొన్నారు. కవిత విచా రణలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్(ఐఓ)కు సూచించింది. అలాగే సీసీటీవీల సమక్షంలో విచారణ నిర్వహించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు ఆ సీసీ టీవీ ఫుటేజ్‌ని భద్రపరచడం, చట్ట ప్రకారం వైద్య పరీక్షల నిర్వహణ, మందులు అందించాలని పేర్కొంది. కవిత కోరిక మేరకు ఇంటి భోజనానికి కోర్టు అనుమతించింది. భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, వదిన మంజుల, కొడుకు ఆదిత్య, వరుసకు సోదరైన నవిత, పీఏ శరత్, న్యాయవాది మోహిత్‌లను గతంలో కోర్టు సూచించిన సమయంలో కలుసుకునేందుకు అనుమ తి ఇచ్చింది. కాగా, గతవారం విధించిన ఏడు రోజుల కస్టడీ ముగియడంతో శనివారం కవితను మరోసారి ఈడీ అధికారులు సీబీఐ ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరిచారు. ఈడీ తరపున న్యాయవాది జోసెబ్ హుస్సేన్ వాదనలు వినిపిస్తూ కోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి రోజు కవితకు మెడికల్ టెస్టులు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. వైద్యులు సూచించిన ఆహారాన్ని అందిస్తున్నట్లు కోర్టుకు నివేదించారు. రూ.100 కోట్ల కిక్ బ్యాక్‌ల చెల్లింపుల్లో కవిత కుట్ర పన్నారని ఆరోపిం చారు. ఈ కేసులో మరో నలుగురి వాంగ్మూలాలు తీసుకొని, కలిపి ప్రశ్నించినట్లు తెలిపారు. కవిత మొబైల్ ఫోన్లో నుంచి సేకరించిన డేటాను విశ్లేషించి, ఫోరెన్సిక్ ఆధారాలతో కూడా సరిపోల్చినట్లు వివరించారు. అయితే మొబైల్ డేటా నుంచి కవిత కొంత సమాచారాన్ని డిలీట్ చేసినట్టు గుర్తించామన్నారు.

మిగతా 6లో..

## మూడు స్థానాలకు బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన



- సికింద్రాబాద్ నుంచి పద్మారావు గౌడ్
- నల్గొండ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి,
- భువనగిరి అభ్యర్థిగా క్యామ మల్లేశ్ పేర్లను ఖరారు చేసిన అధినేత కెసిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భారత రాష్ట్ర సమితి మరో మూడు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి మాజీ మంత్రి, ఎంఎల్ఎ తిగుళ్ల పద్మారావు గౌడ్ పేరును అధినేత కెసిఆర్ ప్రకటించారు. నల్గొండ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డిని, భువనగిరి నియోజకవర్గ అభ్యర్థిగా క్యామ మల్లేశ్ పేర్లను బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు ఖరారు చేశారు. శాసన సభ్యులు ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్యనేతలతో జరిగిన సమావేశంలో చర్చించి అందరి అభిప్రాయం సేకరించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. అందరి ఏకాభిప్రాయం మేరకు ముగ్గురు అభ్యర్థులను బరిలోకి దింపాలని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నిర్ణయించారు.

### హైదరాబాద్ మినహా అన్ని స్థానాలకు బిఆర్ఎస్ అభ్యర్థులు ఖరారు

రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలకు బిఆర్ఎస్ పార్టీ 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా హైదరాబాద్ పార్లమెంట్‌కు అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. బిఆర్ఎస్ పార్టీ తరపున మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజిగిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య, నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మెదక్

మిగతా 6లో..

## బిల్లులు ఆపడం రాజ్యాంగ విరుద్ధం

### ద్రౌపది ముర్ముపై సుప్రీంకోర్టులో ఫిర్యాదు

### కేరళ ప్రభుత్వ అనూహ్య చర్య



న్యూఢిల్లీ: రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన నాలుగు బిల్లుల కు కారణం చెప్పకుండా నిలిపివేసినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై చర్యను కోరుతూ కేరళలోని సిపిఎం ప్రభుత్వం అనూహ్య రీతిలో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రపతి చర్యను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించాలని కోరుతూ కేరళ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. యూనివర్సిటీ చట్టాలు(సవరణ)(నంబర్.2) బిల్లు, 2021, కేరళ సహకార సొసైటీల (సవరణ) బిల్లు, 2022, యూనివర్సిటీ చట్టాలు(సవరణ) బిల్లు, 2022, యూనివర్సిటీ చట్టాలు(సవరణ) (నంబర్ 3) బిల్లు, 2022 వంటి నాలుగు బిల్లులకు ఎటువంటి కారణాలు చెప్పకుండా ఆమోదం తెలియచేయక పోవడాన్ని రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రకటించాలని తన పిటిషన్‌లో ప్రభుత్వం అర్థించింది. ఈ పిటిషన్‌లో ప్రతివాదులుగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతికి కార్యదర్శి, కేరళ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, ఆయన అదనపు కార్యదర్శిని ప్రతివాదులుగా సిపి ఎం సారథ్యంలో ని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చేర్చింది. రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన నాలుగు బిల్లులతోపాటు మొత్తం ఏడు బిల్లులను పెండింగ్‌లో పెట్టిన గవర్నర్ ఖాన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తన పిటిషన్‌లో కోరింది. సుదీర్ఘ కాలంపాటు, నిరవధికంగా బిల్లులను ఆమోదించకుం డా పెండింగ్‌లో పెట్టడం, కొన్నిటిని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించడం వంటి గవర్నర్ చర్యలు రాజ్యాంగంలోని 14వ

మిగతా 6లో..



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
24-03-2024



## నమో డ్రోన్ దీదీ తో మహిళలకు ఆర్థిక చేయూత...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

గ్రామీణ మహిళలకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు ప్రధానమంత్రి మోదీ ' నమో డ్రోన్ దీదీ పథకానికి శ్రీకారం చుట్టారని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సీనియర్ జోనల్ మేనేజర్ మనోజ్ కుమార్ అన్నారు. తొలి విడతలో ఈ పథకం కింద శిక్షణ పూర్తి చేసుకున్న 8 మంది డ్వాక్రా మహిళలకు శనివారం బోధన్ పట్టణం రాకాసిపేట్ లో ఓ ఫంక్షన్ హాల్ లో డ్రోన్లను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ జోనల్ మేనేజర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించడం తోపాటు వస్తున్న విప్లవాత్మక మార్పులను రైతు దరిచేరేందుకు ప్రధానమంత్రి ఈ పథకాన్ని రూపొందించారన్నారు. అమలు బాధ్యత దేశవ్యాప్తంగా ఎరువుల కంపెనీలకు అప్పగించగా బోధన్ లో కోరమండల్ వారు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సీనియర్ అగ్రానమిస్టు పాపి రెడ్డి, జిల్లా అధికారులు మహేందర్ రెడ్డి, నాగరాజు, రమేష్ తో పాటు సిబ్బంది డ్రోన్ దీదీ లు, సహకార సంఘం ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## మతోన్మాద పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మతోన్మాద పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) నాయకులు పిలుపునిచ్చారు. శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతి పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్, సుల్తాన్ సాయిలు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పలు గ్రామాల్లో కామదహనం.. నేడు హెూళీ పండగ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

హెూళీ పండగను పురస్కరించుకొని ఎడపల్లి మండలంలోని పలు గ్రామల్లో శనివారం కామదహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఆయాకుల సంఘాలు,యువజన సంఘాలు, గ్రామ పెద్దల ఆద్వర్యంలో గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళలో భక్తి శ్రద్దలతో, సంప్రదాయబద్ధంగా కామదహన కార్యక్రమం నిర్వహించారు.మనిషిలోని చెడు తొలగి వెలుగు వైపు పయనించాలని పలువురు పేర్కొన్నారు.మండలంలోని జాన్కంపేట్, జైతాపూర్, జంలం, పోచారం, తదితర గ్రామాల్లో సార్గమ్మ దేవతా మూర్తులు కొలువై ఉండడంతో ఒకరోజు ముందుగానే హెూలీ పండగను నిర్వహించడం ఆనవాయితీ,ఈమేరకు ఆయాగ్రామాల్లో శనివారం రాత్రి కామదహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన వీదుల్లో ఏర్పాటు చేసిన కామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి దహనం చేశారు.అలాగే నేడు హెూలీ పండగను జరుపుకోనున్నారు. ఎడపల్లి మండల కేంద్రంతో పాటు బాపునగర్,మంగల్పాహాడ్,కుర్నపల్లి, ఒడ్డాపల్లి, ధర్మారం,ఠాణాకలాన్,ఏఆర్పీక్యాంప్, తదితర గ్రామాల్లో ఆదివారం కామదహణం సోమవారం హెూలీ పండగ నిర్వహించనున్నారు.పండగను ఉత్సాహంగా జరుపుకోవడానికి యువత, చిన్నా, పెద్ద, సన్నాహాలు చేస్తున్నారు.

## జె సి ఐ ఇందూర్ ఆధ్వర్యంలో ఆప్తల్మిక్ వైద్య నిపుణుల దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జూనియర్ ఛాంబర్ ఇందూర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆప్తాల్మిక్ వైద్య నిపుణుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెసిఐ ఇందూరు అధ్యక్షుడు కంచిపురం మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని ప్రగతి నగర్ శ్రీ చష్మా ఆప్టికల్ లో ఆప్తాల్మిక్ ఆఫీసర్స్ భుజంగ రెడ్డి, లక్ష్మీ నరసయ్య, నాగేందర్, కాలే జైపాల్, ఇంతియాజ్ ఉద్దీన్, అజార్ ఉద్దీన్ లను ఘనంగా సత్కరించి ఫ్లవర్ బొకే అందజేశారు. జె సి ఐ ఇందూర్ ప్రెసిడెంట్, అప్టోమెట్రిస్ట్ యూనియన్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో వీరి సేవలు ఎంతో అవసరమని చెప్పారు.

## ఆల్ ఫోర్స్ కళాశాలకు గుర్తింపు లేదు

### జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



నిజామాబాదులో ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాల కు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నుంచి ఇంతవరకు ఎలాంటి గుర్తింపు లేదని జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ స్పష్టం చేశారు. పలు విద్యార్థి సంఘాల ఫిర్యాదు చేసిన మేరకు తాము పరిశీలన చేశామని, ఇంతవరకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ నుంచి కానీ, జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయం నుంచి కానీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు ఇంకా అనుమతి ఇవ్వలేదని తెలియజేశారు. ఆల్ ఫోర్స్ జూనియర్ కళాశాలకు అసలు ఇంతవరకు ఎలాంటి గుర్తింపు లేదని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ షెడ్యూలు విడుదల అయిన తర్వాత గుర్తింపు పొందిన కళాశాలలో మాత్రమే చేర్పించాలని స్పష్టం చేశారు. కావున విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ప్రకటనలకు మోసపోరాదని జిల్లా ఇంటర్ విద్య అధికారి స్పష్టం చేశారు.

# భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

### జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి
### భగత్ సింగ్ కు భారత రత్న ప్రకటించాలి
### కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలి
### భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత హక్కుల కోసం ఉద్యమించాలి
### ఏఐఎస్ఎఫ్ తెలంగాణా రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ నగరం లోని దేవి రోడ్డు చౌరస్తాలో గల భగత్ సింగ్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ... భగత్ సింగ్ పంజాబ్ ప్రాంతంలోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907 సెప్టెంబర్ 28న కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడన్నారు. 3 సంవత్సరాల వయసులో తుపాకీ మొక్కలు నాటిన విప్లవ బాలుడు, 20 సంవత్సరాల కాలంలోనే బ్రిటిష్ వారిని గడ గడ లాడించి, 23 సంవత్సరాల వయసు లోనే భారత మాత దాస్య శృంఖలాల నుంచి విడిపించడం కోసం ప్రాణ త్యాగం చేసి, ప్రతి భారతీయుడిలో విప్లవాగ్నిని రగిలించిన యోధుడని కొనియాడారు. భగత్ సింగ్ అంటేనే ఒక మండే అగ్నిగోళం, జ్వలించే నిప్పుకణిక దేశ స్వాతంత్ర్యం కోసం తన స్నేహితులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడారన్నారు. మార్చి 23, 1931 రాత్రి 7:30 గంటలకు అసువులు బాశారని ఆయన తెలిపారు. నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారి ముగ్గురిని నిల్చోబెట్టి ఉరి తీసిందన్నారు. ఉరికొయ్య ముందు ఆ ముగ్గురు నిల్చుని ఏ మాత్రం భయపడలేదన్నారు. ఆ ధైర్యమే ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరిందని గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువత పోరాడాలని, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా కార్యదర్శి రంజిత్, నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ, నాయకులు శివాజీ, రమేష్, నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధిపత్య ఆర్థిక దోపిడి వ్యతిరేకతయే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లకు నిజమైన నివాళులు

### బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బ్రిటిష్ ముష్కరుల ఉరి కొయ్యలను ముద్దాడిన స్వాతంత్ర్య సమర యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు నివాళులు అర్పించడమంటే బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆధిపత్య కార్పోరేట్ కాషాయకరణ ఆర్థిక దోపిడి విధానాలకు, సామ్రాజ్యవాద వ్యతిరేకతయే నిజమైనా జాతీయత అని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ - బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య సమర యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోదీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆధిపత్య కార్పోరేట్ కాషాయకరణ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉద్యమ శక్తులు మాత్రమే నిజమైన భారతీయ జాతీయ వాదులని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి, బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్పి జిల్లా కన్వీనర్ కె. మధు, బిఎల్ టియు నగర అధ్యక్షుడు తిట్టే రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో పోరాడాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతదేశంలో స్వదేశీ పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఉద్యమస్ఫూర్తితో పోరాటం చేయాలని ప్రజాసంఘాల నాయకులు జన్నారపు రాజేశ్వర్, వనమాల సత్యం, శివకుమార్ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. అమరవీరులు భగత్ సింగ్ 93 వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలో కోట గల్లి, సాయి రెడ్డి పెట్రోల్ బంక్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పి.డి.ఎస్.యూ, పివైఎల్, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ భగత్ సింగ్ దేశంలో సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా, అసమానతలు లేని సమాజం కోసం పోరాటం చేశారని,నేడు భారతదేశంలో స్వదేశీ పాలకులే దేశ వనరులను పెట్టుబడిదారులకు దోచి పెడుతున్నారని, బడా కార్పొరేట్ కంపెనీలకు వేలకోట్ల రుణాలను మాఫీ చేశారని అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, విద్యను మొత్తం కాషాయకరిస్తూ నూతన విద్యా విధానం 2020 తీసుకొచ్చారని దీనిని వెంటనే రద్దు చేయాలని, దేశ రైతాంగం పై కాల్పులను ఖండిస్తున్నామని, మోడీ ఫాసిస్టు విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా కామ్రేడ్ భగత్ సింగ్ ఉద్యమస్ఫూర్తితో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొంట్యాల రమేష్, జెల్ల మురళి, భాస్కర్, దేవిక, మనోజ్, వంశీ, నిఖిల్, విజయ్, లహరి, రాజు, విద్యా సాగర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లూమింగ్ బడ్స్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ముబారక్ నగర్ లో గల బ్లూమింగ్ బడ్స్ స్కూల్లో కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు వివిధ ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రసన్న కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా పోచమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ 18వ వార్డులో గల పోచమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు తూము పద్మావతి శరత్ రెడ్డి లు ఆలయానికి విచ్చేసి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు కాలనీ వాసులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్, ఆలయ కమిటీ ప్రతినిధులు సాయన్న, సుభాష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (24-03-24)f_times of varha main (13-2).qxd 3/24/2024 6:26 AM Page 3



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
24-03-2024



# చిన్న సారు ఏసీబీకి చిక్కారు.. పెద్ద సారు ఎవరు..? ఎక్కడ?

**కానిస్టేబుల్ సురేందర్ 4000 తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయాడు**

**ముందుగా రూ.15000లు తీసుకున్న సారు కనిపించడం లేదు**

**అసలు ఆ సార్ ఎవరు ఎక్కడ !**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్





మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల లంచం తీసుకుంటూ కానిస్టేబుల్ సురేందర్ (రైటర్) ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే. అయితే మొదటగా ఇసుక ట్రాక్టర్ యజమాని నుంచి రూ. 20 వేలకు ఒప్పందం కుదుర్చుకోగా, అతడు రూ.15 వేలు చెల్లించాడు. ఆ చెల్లించిన డబ్బులను 'సార్‌కు ఇచ్చాను' మిగితా రూ. 5 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఈక్రమంలో రూ. 4 వేలు తీసుకుంటూ ఏసీబీ అధికారుల వలలో చిక్కాడు. అయితే ఈ కేసులో సార్‌కు ఇచ్చిన అని చెప్పడంతో ఆ సార్ ఎవరూ..? అనే దానిపై ఏసీబీ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఏసీబీ దాడి జరిగిన రోజు నుంచి నేటి వరకు మెదక్ రూరల్ ఎస్ఐ అమర్ అజ్ఞాతంలోకి వెళ్లడంతో అనుమానాలకు మరింత బలం చేకూరుతోంది. కిందిస్థాయి అధికారులకు ఎంత అత్యవసరం ఉన్న ఉన్నతాధికారులకు సమాచారం అందించి సెలవు తీసుకోవడం తప్పనిసరి. కానీ ఎస్ఐ హోదాలో సీఐ, డీఎస్పీ లకు కనీస సమాచారం ఇవ్వకుండా అజ్ఞాతంలోకి వెళ్లడం వెనుక అసలు ఏం అయి ఉండొచ్చని చర్చించుకుంటున్నారు. ఇదే విషయమై మెదక్ రూరల్ సీఐ కేశవులును వివరణ కోరగా ఎస్ఐ విధులకు గైర్హాజరుపై కావడంపై తమకు ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు.

# స్వాతంత్ర సమర యోధుడు భగత్ సింగ్‌కు నివాళులు

**బోధన్‌లో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి**

**యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలి**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



స్వాతంత్ర సమర యోధుడు భగత్ సింగ్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శనివారం బోధన్ పట్టణం శక్కర్ నగర్ లోని ఎస్సీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ నాయకులు భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి కొవ్వొత్తుల ప్రదర్శనతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బోధన్ డివిజన్ కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సైన్యంతో పోరాటాలు చేసిన ధీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ అతితక్కువ వయసులో పోరాటాలకు బలయ్యారని విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. హక్కులు కాపాడుకోవాలంటే భగత్ సింగ్ ను చూసి పోరాటాలు నేర్చుకోవాలని అలాంటి స్వాతంత్ర సమరయోధుల వలనే మనం స్వాతంత్రం పొందామని స్వేచ్ఛ కలిగి ఉన్నామన్నారు. 23ఏళ్లకే ఉరి కంబాన్ని సైతం లెక్కచేయకుండా తన ప్రాణాన్ని తృణప్రాయంగా అర్పించిన గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు భగత్ సింగ్ అని కీర్తించారు. భగత్ సింగ్ కలలు కన్న స్వాతంత్రం ఇంకా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోధన్ పట్టణంలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎన్ని సార్లు విన్నవించిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, మహేందర్, సవిన్, వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సమ్యలు లేకుండా చర్యలు చేపట్టాలి

**యంపిపి ఆశ శ్రీకాంత్ రెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె త్రాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని యంపిపి ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి అన్నారు శనివారం మండల శ్రీ శక్తి భవన్ లో జరిగిన మండల సర్వ సభ్య సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతు వేసవి కాలం లో త్రాగు నీటి సమస్య తో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా గ్రామాల కార్యదర్శి లు అందు బాటులో ఉండి ఎప్పుడు ఏ సమస్య ఉన్న వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం ఇచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. పైపులు లికేజిలు లేకుండా చర్యలు తీసుకోవాలని అద్దె బోర్లు కానీ బావుల నుండి నీటిని సరఫరా చేసి నీటి కొరత ను నివారించాలని ఇప్పటి వరకు అద్దెకు తీసుకున్న బోర్లు నీరు సరిపోక పోతే మేజర్ గ్రామ పంచాయతీ లకు సరి పడ నీరు ప్రజలకు అందించాలని కోరారు. ఏప్రిల్ మొదటి వారంలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగుతుందని కోతలు మొదలు పెట్టిన రైతులు వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం అమలు చేసే ధరలకు తమ ధాన్యం విక్రయించాలని తెలిపారు. గ్రామాలలో విద్యుత్ సరఫరా ను జాగ్రత్త గా బాధ్యతలు నిర్వహించాలని విద్యుత్ అధికారులకు సూచించారు. వేసవి లో చెరువులలో నీటి నిల్వలు తగ్గి పోవడం తో చెరువులో మట్టిని రైతుల పొలాలకు తోలుకోవాలని భూమిలో సారం పెంచుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశం లో ఓ అర్ యస్ ప్యాకెట్లు అందు బాటులో ఉంచి వడ దెబ్బకు గురి కాకుండా జాగ్రత్త లు తీసుకునే విధంగా ప్రతి ఊరు లో ఆశ కార్యకర్త ను ఏర్పాటు చేయాలని అధకారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పందిళ్ళ పల్లి పుల్లా రావు, వైస్ యంపిపి సునీత మల్లా రెడ్డి , తహ శీల్దార్ సంగ మిత్ర, యంపిడిఓ హారి సింగ్, సూపరింటెండెంట్ వెంకటా చారి, యంపిటిసిలు కాంపాటి వెంకన్న, విద్యా వతి వెంకట్ రెడ్డి , సంద్ర పద్మ మధు, మద్ది మధు సుదన్ రెడ్డి కవిత మండల వైద్యాధి కారి నాగరాజు, ఇరిగేషన్ ఏఇ లింగయ్య, ఎపియం వెంకయ్య, ఏపిఒ నాగేష్ అయ గ్రామాల కార్యదర్శి లు కల్పన రేణుక కవిత సురేష్ సోందు తదితరులు పాల్గొన్నారు.

# అకాల రాళ్ల వర్షంతో 25వేల ఎకరాల పంట నష్టం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



ఇటీవల కాలంలో మెదక్ జిల్లాలో అకాల రాళ్ల వర్షం కారణంగా మండల ప్రాంతాలలో గ్రామ ప్రాంతాలలో వరి మొక్కజొన్న పంట దెబ్బతినడంతో రైతుల నష్టపోయారు. ఇటీవల జిల్లాలో కురిసిన అకాల వర్షాలతో సుమారు 2,500 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ తెలిపారు.జెడ్పీ కార్యాలయంలో సీఈఓ ఎల్లయ్య ఆధ్వర్యంలో వ్యవసాయం, స్త్రీ, శిశు, సాంఘిక సంక్షేమంపై స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. డీఏఓ మాట్లాడుతూ.. జిల్లాలో 2,28,379 మంది రైతులకు రుణమాఫీ వచ్చిందని, రూ.115. 25 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. పంటనష్టంపై ప్రభుత్వం ఇప్పటివరకు జీఓ జారీ చేయనందున నష్ట పరిహారం వివరాలు తెలియరాలేదన్నారు. అనంతరం డీడబ్ల్యూఏఓ బ్రహ్మాజీ మాట్లాడుతూ.. ఈ ఏడాది జిల్లాలో 5 బాల్య వివాహాలను అడ్డుకొని తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన నలుగురు అనాథ పిల్లలను గుర్తించి వారికి ప్రతి నెల రూ. 4 వేల ఆర్థికసాయం అందజేస్తున్నట్లు వివరించారు. అనంతరం ఎస్సీ అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి మాట్లాడుతూ.. జిల్లాలో కులాంతర వివాహాల ను ప్రోత్సాహిస్తూ ప్రభుత్వం ఒక్కో జంటకు రూ. 2.50 లక్షలు అందజేస్తుందన్నారు. ఇందు కోసం ఇప్పటివరకు 63 జంటలు దరఖాస్తు చేసుకోగా 8 జంటలకు డబ్బులు అందజేసినట్లు తెలిపారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ అధికారి శంకర్‌నాయక్, మైనార్టీ సంక్షేమ అధికారి జెమ్లా నాయక్ తమతమ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధిపై వివరించారు. కార్యక్రమంలో కొల్చారం జెడ్పీటీసీ మేఘమాల, టేక్మాల్ కో అప్షన్ మెంబర్ యూ సుఫ్, వెల్దుర్తి కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ హైమద్, కౌడిపల్లి జెడ్పీటీసీ కవిత, టేక్మాల్ జెడ్పీటీసీ సరోజ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రామయంపేట ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 6వ పోషణ పక్షం

టైమ్స్ అఫ్ వార్త - రామయంపేట్ మెదక్

మెదక్ జిల్లా రామయంపేట్ మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు 9 మండలాల నుంచి అంగన్వాడి టీచర్లు ఐసిడిఎస్ ఉద్యోగులు, ఆయాలు,ఈ కార్యక్రమానికి హాజరయ్యారు పౌష్టికాహారం చిరుధాన్యాల ప్రదర్శనను నిర్వహించారు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం చిరుధాన్యాలు పౌష్టిక ఆహారం స్వీకరించాలని వారికి అవగాహన కల్పించారు




# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపణి

టైమ్స్ అఫ్ వార్త - నిజాంపేట్ మెదక్



మెదక్ జిల్లా నిజాంపేట మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో శనివారం తాసిల్దార్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో 31 మందికి కళ్యాణ లక్ష్మికి ఎంపిక కాగా ఎంపికైన వారికి తాసిల్దార్ సురేష్ కుమార్ కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు

# అంగరంగవైభవంగా పాఠశాల వార్షికోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండలం లోని తిమ్మినేని పాలెం కాలనీ పాఠశాల యందు శనివారం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సహదేవ్ అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు ఎన్.అప్పారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచి ప్రభుత్వ పాఠశాలలను బలోపితం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు జి.డేవిడ్ రాజ్, ఉపాధ్యాయురాలు జి.రమాదేవి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రధానోపాధ్యాయునికి సన్మానం.**

తిమ్మినేని పాలెం కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సహదేవ్ సార్ ని గ్రామస్తులు అందరూ ఘన సన్మానం చేశారు.ఈ పాఠశాల ను అభివృద్ధి పదంలో నడుతున్నందుకు విద్యార్థులకు ఆట పాటలతో మంచి బోధన చేస్తున్నందుకు గాను ప్రధానోపాధ్యాయులు టి.సహదేవ్ సారుని సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఎన్.అప్పారావు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు టి.సహదేవ్ సేవల గురించి విధినిర్వహణలో అంకితభావం కలిగిన వ్యక్తిగా అభివర్ణించారు.గ్రామస్తులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

# తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో రమాదేవి

టైమ్స్ అఫ్ వార్త - నిజాంపేట మెదక్



మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో గల స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆర్డిఓ రమాదేవి సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ జాబితా వివరాలను పకడ్బందీగా నిర్వహించాలని తాసిల్దార్ కు సిబ్బందికి సూచించారు. అదేవిధంగా నందిగామ గ్రామంలోని పాఠశాల ప్రవారి గోడ రోడ్డు వెడల్పులో కూలిపోయినందున గోడను నిర్మించే అందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అభివృద్ధి పనుల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

విజయవాడ నేషనల్ హైవే రోడ్డు వెడల్పు అభివృద్ధి పనుల్లో భాగంగా వివిధ శాఖల అధికారులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి గారు పనామా పరిసర ప్రాంతంలో పర్యటించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాలైన శ్రీ గణేష్ నగర్ ఫేస్ 1, ఫేస్ 2, సాయినాథ్ కాలనీ మల్లికార్జున్ నగర్, బ్యాంక్ కాలనీ, ఆగమయ్య నగర్, హకీమాబాద్ కాలనీ తదితర కాలనీల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.సుష్మా రోడ్డు నుండి చేపడుతున్న విజయవాడ నేషనల్ హైవే రోడ్డు వెడల్పు అభివృద్ధి పనుల్లో భాగంగా అట్టి రోడ్డులో ఉన్నటువంటి సివరేజ్ లైన్లు బ్లాక్ అయ్యి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మళ్లీ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా విద్యుత్, జిహెచ్ఎంసి, ఆర్ అండ్ బి హెచ్ ఎం డబ్ల్యు ఎస్,ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఆయా శాఖలకు సంబంధించిన పనులను పరిశీలన చేస్తూ పనులు చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ శాఖ ఈ,ఈ రమేష్ బాబు,ఏఈ చంద్రశేఖర్ రెడ్డి,ఆర్ అండ్ బి శాఖ ఈ,ఈ ధర్మారెడ్డి,ఏఈ శరత్,సీతారాం, కాలనీవాసులు పోచబోయిన కృష్ణ యాదవ్, సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
24-03-2024



# మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి

### కెసిఆర్ నిర్ణయంతో బిఆర్ఎస్ శ్రేణులలో వీడిన గందరగోళం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇప్పుడు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ బరిలో నుండి ఎవరు పోటీ చేస్తారని ఉత్కంఠ ఉండేది కానీ కెసిఆర్ నిర్ణయంతో వెంకట్రాం రెడ్డికి టికెట్ కట్టబెట్టారు. అనూహ్యంగా ఎమ్మెల్సీ, మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని అభ్యర్థిగా ప్రకటిస్తూ ఆ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ అభ్యర్థిత్వం ఎంపిక విషయంలో శుక్రవారం కేసీఆర్ తన వ్యవసాయక్షేత్రంలో పార్టీకి చెందిన జిల్లా నాయకులతో సమావేశమయ్యారు. మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్‌రెడ్డి, సునీతారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితర నాయకులతో సుధీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం కేసీఆర్ ఈ మేరకు వెంకట్రాంరెడ్డికి మెదక్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. ఇప్పటికే ఈ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు పేరు ఖరారైన విషయం విధితమే. కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఇంకా ఖరారు కావాల్సింది. మెదక్ ఎంపీ టికెట్‌కు ముందుగా గజ్వేల్‌కు చెందిన మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి దాదాపు ఖరారైందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఆయన నియోజకవర్గంలో ఎన్నికల పనిలో కూడా నిమగ్నమయ్యారు. పార్లమెంట్ స్థానం పరిధిలోని పటాన్‌చెరు తదితర అసెంబ్లీ స్థానాల్లో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశాల్లో కూడా వంటేరు పాల్గొన్నారు. ఆయనతో పాటు ఈ టికెట్‌ను మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్ తదితరులు ఆశించారు. అయినప్పటికీ వంటేరు ప్రతాప్‌రెడ్డికి దాదాపు ఖాయమైందని గులాబీ పార్టీ వర్గాలు భావించాయి. అధికారికంగా ప్రకటించకపోవడంతో ఈ స్థానం నుంచి స్వయంగా అధినేత కేసీఆరే బరిలోకి దిగుతారనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో అనూహ్యంగా వెంకట్రాంరెడ్డికి ఈ టికెట్ ఖరారు చేస్తూ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

### సిద్దిపేట మాజీ కలెక్టర్‌గా..

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం ఇందుర్తికి చెందిన వెంకట్రాంరెడ్డికి ఉమ్మడి మెదక్ జిల్లాలో సన్నిహిత సంబంధాలున్నాయి. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత సిద్దిపేట కలెక్టర్‌గా ఆయన సుమారు ఐదేళ్ల పాటు పని చేశారు. అంతకు ముందు ఉమ్మడి మెదక్ జిల్లా డ్వా మా ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేశారు. జాయింట్ కలెక్టర్‌గా, అదనపు కలెక్టర్‌గా 2014 నుంచి 2017 వరకు పనిచేశారు.

### సిద్దిపేట మాజీ కలెక్టర్‌గా..

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం ఇందుర్తికి చెందిన వెంకట్రాంరెడ్డికి ఉమ్మడి మెదక్ జిల్లాలో సన్నిహిత సంబంధాలున్నాయి. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత సిద్దిపేట కలెక్టర్‌గా ఆయన సుమారు ఐదేళ్ల పాటు పని చేశారు. అంతకు ముందు ఉమ్మడి మెదక్ జిల్లా డ్వా మా ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేశారు. జాయింట్ కలెక్టర్‌గా, అదనపు కలెక్టర్‌గా 2014 నుంచి 2017 వరకు పనిచేశారు. మధ్యలో కొన్ని రోజులు మెదక్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా కూడా బాధ్యతల్లో కొనసాగారు. 2021లో కలెక్టర్ ఉద్యోగానికి రాజీనామా చేసిన వెంకట్రాంరెడ్డికి కేసీఆర్ ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. కేసీఆర్‌తో సన్నిహిత సంబంధాలున్న వెంకట్‌రాంరెడ్డికి అనూహ్యంగా మెదక్ అభ్యర్థిత్వం దక్కడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

### ఆర్థికంగా బలమైన నేత

కలెక్టర్‌గా, జాయింట్ కలెక్టర్‌గా, ఉన్నతాధికారిగా ఉమ్మడి మెదక్ జిల్లాతో సంబంధం ఉన్న వెంకట్రాంరెడ్డికి రాజకీయంగా పెద్దగా సంబంధాలు లేవు. 2021 నవంబర్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనప్పటికీ.. ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లో పెద్దగా పాల్గొన్న దాఖలాలు లేవు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒకటీ రెండు నియోజకవర్గాలకు ఇన్‌చార్జిగా అధినేత నియమించినప్పటికీ.. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న దాఖలాలు తక్కువ. కానీ ఆర్థికంగా బలమైన నేతగా పేరుంది. ఈ నేపథ్యంలో ఆయనను అభ్యర్థిగా ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## రామయంపేట బిజెపి పట్టణ అధ్యక్షుడిగా భానుచందర్

టైమ్స్ ఆఫ్ వార్త - రామయంపేట్ మెదక్



మెదక్ జిల్లా రామయంపేట మండలంలో నిర్వహించిన బిజెపి కార్యక్రమంలో రామయంపేట పట్టణ బిజెపి అధ్యక్షుడిగా దమ్మయ్య భానుచందర్‌ను నియమించారు. శనివారం మెదక్ జిల్లా బిజెపి కార్యాలయంలో భానుచందర్ కు పార్టీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ నియమాక పత్రం అందించాడు. ఈ సందర్భంగా భానుచందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షుడు బాధ్యతలు ఇచ్చినందుకు బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సైనికుల పనిచేస్తామని తెలిపారు.

## పది తులాల బంగారం కేసును చేదించిన రామాయంపేట పోలీసులు

టైమ్స్ అఫ్ వార్త - రామంపేట మెదక్



మెదక్ జిల్లా రామయంపేట మండల కేంద్రంలోని గత కొన్ని రోజుల కింద జరిగిన10 తులాల బంగారం అపహరణ కేసును రామయంపేట పోలీసులు చేదించారు. తూప్రాన్ డిఎస్పి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 13న రామంపేట బస్టాండ్ లో నిజాంబాద్ జిల్లాకు చెందిన ఒక మహిళ హ్యాండ్ బ్యాగ్ చోర్ కి గురైంది ఆ బ్యాగ్ లో 10 తులాల బంగారం ఉంది ఆ మహిళా పోలీసులకు ఫిర్యాదు చేసింది దర్యాప్తు చేపట్టిన పోలీసులు బొల్లారం చెందిన ఠాకూర్ శారద బంగారాన్ని గుర్తించారు ఆమెను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు.

## నిజాంపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన తూప్రాన్ డిఎస్పి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట్ మెదక్




మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ ని శనివారం తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చూడాలని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రజలు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామంపేట సీఐ వెంకటేష్, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్ సమావేశం మెదక్ సంఘ సమావేశం- 7



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి హేమలత శేఖర్ గౌడ్ గారి అధ్యక్షతన వైద్య, విద్య , గ్రామీణాభివృద్ధి , ఆర్టీసి, వయోజన విద్య, లైబ్రరీస్ ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం, రోడ్లు భవనముల శాఖ, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్ , రవాణా శాఖ ల అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎల్లయ్య గారు, డెప్యూటీ సీఈఓ రంగ చారీ గారు, నిజంపెట్ జెడ్పీటీసీ విజయ్ కుమార్ గారు, అల్లదుర్గ్ జెడ్పీటీసీ సౌందర్య గారు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్ని డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులు మెదక్ లో ఓటింగ్ శాతం ఎక్కువ పెరిగేలా ఓటింగ్ పై ప్రజలకు అవగాహన కలిగేలా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కోరారు.

## క్షయ రహిత సమాజం నిర్మిద్దాం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్





ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా సదాశివనగర్ మండలం పద్మాజివాడి ఎక్స్ రోడ్లో గల శ్రీ సాయి విజ్ఞాన్ పాఠశాలలో ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్ ఫైర్ సొసైటి ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ.. క్షయ రహిత భారత దేశం గా 2025 వరకు మనం అందరం కలిసి క్షయ వ్యాధిని దేశం నుండి తరిమేద్దం అని అన్నారు. క్షయ వ్యాధి లక్షణాలను సకాలంలో గుర్తిస్తే వ్యాధిని అదుపులో పెట్టవచ్చు క్రమం తప్పకుండా వైద్యుల పర్యవేక్షణలో టి బి మందులు వాడితే క్షయను పూర్తిగా నయం చేయవచ్చు అని అన్నారు. మానవునిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నప్పుడు టిబి రావడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయి. హెచ్ ఐ వి వ్యాధి ఉన్న వారికి తొందరగా టిబి వస్తుందని క్షయ రోగుల పట్ల వివక్షత చూపకుండా వారిని సమాజంలో అందరితో సమానంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణు వర్ధన్, ఐ యస్ ఆర్ డి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రవళి, సంయుక్త కార్యదర్శి రఘునాథ్ బాయి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఎన్నికల శిక్షణ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ల పరిస్థితిని పరిశీలించిన ఆర్డిఓ రమేష్ రాథోడ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణానికి అతి సమీపంలో ఉన్న ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, సిబ్బంది శిక్షణ కేంద్రాన్ని శనివారం పరిశీలించిన బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్. సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు, అందించారు. అనంతరం మహారాష్ట్ర బార్డర్లో ఏర్పాటు చేసిన చెకోపోస్ట్ ను పోతంగల్ చెక్ పోస్ట్ ల పని తీరును పరిశీలిం చి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు, ఉన్నారు.



## కాంగ్రెస్ గూటికి కోటగిరి మాజీ సర్పంచ్ స్వరూప చేరిక..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం కోటగిరి మాజీ సర్పంచ్ స్వరూప గంగాధర్ శనివారం 50 మంది మహిళలతో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇందిరమ్మ రాజ్యం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచడానికి తాము అందరం కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు కోటగిరి మాజీ సర్పంచ్ స్వరూప ఈ సందర్భంగా వెల్లడించారు. కోటగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానంటూ ఆమె తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన ఆమెకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధా రంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు ,తదితరులు, పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకం ద్వారానే లాభాలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలో వ్యవసాయ అనుబంధంగా గొర్రెల పెంపకం ద్వారా అధిక లాభాలను పొందవచ్చు అని ఒక రైతు తెలిపారు. శనివారం ఉదయం సదాశివనగర్ మండలంలో బొంపల్లి, లింగంపల్లి, ధర్మారావుపేట్, తుక్కోజివాడి, తిమ్మాజి వాడి, ఆమర్ల బండ గ్రామాల రైతులు వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులను పెంచాలనె ఉద్దేశంతో మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు తో కలిసి లింగంపేట్ మండలం ఐలాపూర్ గ్రామంలో గొర్రెల పెంపకం చేపడుతున్న రైతు వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఆ గ్రామానికి చెందినజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సంపత్ గౌడ్ గొర్రెల పెంపకం చేపడుతూ అధిక లాభాలను పొందుతున్నాడని తెలుసుకొని ఆ క్షేత్రాన్ని పరిశీలించడానికి ఆ ప్రాంతానికి వెళ్లారు. బ్యాంకులు కూడా పెద్ద ఎత్తున రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడంతో వ్యవసాయం లో కేవలం పంటలతో రైతులకు లాభాలు ఎక్కువ రావడం లేదని ప్రస్తుత పరిస్థితులు తట్టుకోవడానికి వ్యవసాయంతో పాటు అనుబంధ ఉత్పత్తులను కూడా పెంచాలని ఉద్దేశంతో వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ అక్కడ రైతులు చేపడుతున్న గొర్రెలు, కోళ్లు చేపల పెంపకాలను పరిశీలిస్తున్నారు. అందుకు అయ్యే ఖర్చు ఎంత వాటి ద్వారా రైతు వచ్చే లాభమేంటి అని వారు అక్కడి రైతును అడిగి తెలుసుకున్నారు. ఏది ఏమైనా ఇప్పటిపరిస్థితిలో రైతు బతకాలంటే వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులను వైపు దృష్టి మళ్లించాలని మాజీ జెడ్పిటిసి రాయేశ్వరరావు రైతులకు వివరించారు. వీరితోపాటు గోకుల్ తండకు చెందిన లింబాద్రి నాయక్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
24-03-2024


# జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలి

**జర్నలిస్టుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్**
**ఎడ్ల సంజీవ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) పిలుపుమేరకు టియుడబ్ల్యుజె - ఐజెయు నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "జర్నలిస్టు మీడియా డే" సందర్భంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి భగత్ సింగ్ చౌరస్త వరకు ర్యాలీగా వెళ్ళి భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం భగత్ సింగ్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ వరకు వెళ్ళి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యుజె - ఐజెయు నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొన్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా జర్నలిస్టుల కోసం వెజ్ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లాలో జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన కోరారు. దేశ వ్యాప్తంగా అక్రిడిటేశన్ జర్నలిస్టులకు రైల్వే పాసులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్, ప్రధాన కార్యదర్శి అరవింద బాలాజీ, కోశాధికారి సిరిగాద ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ బొబ్బిలి నర్సయ్య, ప్రమోద్ గౌడు, మాజీద్, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శేఖర్, ఉపాధ్యక్షుడు గోవిందరాజు సభ్యులు దేవదాస్, రవిబాబు, అక్రిడిటేశన్ కమిటీ సభ్యులు రవికుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కాలనీ నూతన కార్యవర్గం ఎంపిక



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని టు బిహెచ్కె తాడ్కోల్ న్యూ డబల్ బెడ్ రూమ్ కాలనీ లో నూతన కమిటీ నీ ఏకగ్రీవంగా అందరి సమక్షంలో ఎంపిక చేసుకోవడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ అధ్యక్షులుగా కుని సుదర్శన్ గౌడ్,ఉప అధ్యక్షుడు ఎడ్ల మహేష్ కుమార్,సామల రఘు,సిరాజ్, ప్రధాన కార్యదర్శి బుర్రి సుదర్శన్ రెడ్డి, కోశాధికారి ఏసాల బాలరాజ్, ఉప కోశాధికారి,దడిగి లక్ష్మణ్ గౌడ్, గూడెంభూషణం,సలహాదారులుగా ఎడ్ల గంగారం,బైరాపూర్ సాయగౌడ్,గులపల్లి కిషన్,గులాబియా,మంగలి ప్రసాద్, వడ్ల బాబురావు,గాండ్ల హనుమాన్, మోచి సంజీవ్,గోస్కి శ్రీనివాస్, పుట్ల భాస్కర్, గడ్డ మీది ప్రవీణ్ గౌడ్ గొల్లశ్రీనివాస్, జమిల్, ఇమ్రాన్,సద్దాం, కుదుస్,సభ్యులుగా కంచర నాగేశ్వరరావు,చేనూరి హనుమాన్లు,ఉప్పల సుమన్,బత్తుల మోహన్,గుడ్ల రాజు,బేతి సంతోష్,గుట్ట మీద రాజు ,సురేష్ గౌడ్,వడ్ల మహేష్ కుమార్,మేతరి గంగారం, బోయిని హనుమల్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

# తెల్ల దొరల గుండెల్లో సింహ స్వప్నం సర్దార్ భగత్ సింగ్

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



తెల్ల దొరల బానిస సంకెళ్ల నుండి భరతమాతకు విముక్తి కలిగించేందుకు తెల్లదొరల గుండెల్లో సీమ స్వప్నంగా నిలిచి, ఉరికొయ్యను ముద్దాడిన యువకిశోరం షాహిద్ సర్దార్ భగత్ సింగ్ పోరాటం చిరస్మరణీయమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి అన్నారు. విప్లవ వీరులు యువకిశోరం షాహిద్ సర్దార్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీలో భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి,స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ తో కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆందోజు. రవీంద్ర చారి మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ స్నేహం త్యాగం ధీరత్వం నేటి యువతకు ఆదర్శం గా తీసుకోవాలని మత్తు మాదక ద్రవ్యాల అలవాటుకు దూరంగా ఉండాలని ప్రజాస్వా మ్యం లౌకిక దేశ రక్షణకు భారత యువత ముందుండాలని రాష్ట్ర నాయకులు రవీంద్రా చారీ పిలుపు నిచ్చారు, దేశం లో మతం కులం పునాదులపైన నడుస్తున్నాయని, భారత రాజ్యాంగనీ రోజుకో పేపర్ను తొలగించి మనువాదాని అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమసమాజం కోసం ప్రతి పౌరుడు పార్టీ కార్యకర్త సిద్దపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ నాయక్, యేశాల నర్సింహా,యాదగిరి,కె నర్సింహా,ప్రసాద్ నవనీత అరుణ పులయ్య నిరంజన్ నారాయణరెడ్డి సైదులు దేవమ్మ యాదగిరి మధు వినోద్ రాఘవేంద్ర క్రాంతి పాల్గొన్నారు.

# వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డిని వరించిన కాంస్య పతకం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో మార్చి 17 నుండి 21 వరకు నిర్వహించిన ఆలిండియా పోలీస్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2023-2024 పోటీలలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోని వనస్థలిపురం ఏసిపి అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న పి.కాశిరెడ్డి మెన్స్ సింగిల్స్ విభాగంలో విజేతగా నిలిచి కాంస్య పతకం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి ని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని, అందుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని కమిషనర్ తెలిపారు.

# తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ డైరీని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపూర్




తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టి జే యు) 2024 డైరీని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని తన నివాసంలో శనివారం రోజున ఆవిష్కరించారు.అనంతరం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు జర్నలిస్టులు వారధిగా ఉండాలని,కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు పెద్దపీట వేస్తుందని,జర్నలిస్టుల సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానని,ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులు అందరికీ న్యాయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్,యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు చిమ్మని రాజు తదితరులు పాల్గొన్నారు.

# గానుగుబండలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

**బడుగు బలహీన వర్గాలకే పథకాలు అందివ్వడం**
**కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి కే దక్కింది**
**కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోర జలంధర్ వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామం లో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జటంగి రమేష్ పార్టీకి రాజీనామా చేసి గానుగుబండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోర జలంధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా జటంగి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా 100 రోజులలోనే ఆరోగ్య శ్రీ 10 లక్షల బీమా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత విద్యుత్ 500 కే గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితుడునై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో ఐకమత్యంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ మెజార్టీతో గెలుపొందుటకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామశాఖ మహిళా అధ్యక్షురాలు మట్టపల్లి కాలమ్మ వెంకన్న యూత్ అధ్యక్షులు పంజాల సంతోష్ మాజీ వార్డు మెంబెర్ వీరబోయిన పద్మ లింగయ్య తీగల శ్రీను జక్కుల వెంకన్న పులి ముత్తయ్య జటంగి మహేష్ గుండ గాని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మండలంలో బెల్లం సారా బట్టీలపై రైడ్

**బెల్లం పానకాన్ని సారాను స్వాధీన పరుచుకున్న ఎక్సైజ్ , సివిల్ పోలీసులు**
**సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేసు నమోదు**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల పరిధిలోని దేవుని గుట్ట తండా. రావులపల్లి గ్రామంలో సారా బట్టీలపైరైడ్ చేయగా దేవుని గుట్ట తండా గ్రామానికి చెందిన లాలమ్మ ఇంట్లో వంద లీటర్ల బెల్లం పాను కానీ ధ్వంసం చేయడం జరిగిందన్నారు అలాగే రావులపల్లి గ్రామంలో చింత కుంట్ల ఏకాంత భర్త యాదగిరి వయసు 30 సంవత్సరాలు అనే ఆమె దగ్గర ఐదు లీటర్ల సారాను సీజ్ చేయడం జరిగిందన్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు అప్పజెప్తా మన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సీఐ శ్రీనివాస్ ఎస్ఐ ఆంజనేయులు ఎక్సైజ్ ఎస్ ఐ కృష్ణమూర్తి ఆప్కారి పోలీసులు సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

# పుష్కర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హస్తినాపురం డివిజన్ డిఫెన్స్ కాలనీ నందు ఉన్నటువంటి శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాల యం పుష్కర బ్రహ్మోత్స వాలలో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, బి ఎన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ లచ్చి రెడ్డి, మల్కాజ్గిరి పార్లిమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్,ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చడం కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,బీజేపీ సీనియర్ నాయకులు ఎర్రవెలి సత్య నారాయణ పాల్గొన్నారు.



# ఈతరాని వారు చెరువుల్లో, కాల్వల్లో స్నానానికి వెళ్లరాదు : ఎస్సై వంశీ కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

హెూలీ సందర్భంగా చెరువులల్లో,కాలువలల్లో స్నానాలు చేయడానికి వెళ్ళే వారు తగిన జాగ్రత్తలు తీసుకొని, అనివార్య సంఘటనలను, ప్రమాదాలను నివారిం చాలని ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణ కోరారు. హెూలీ పండుగ రోజు రంగులాటలు ఆడి ఈత రాని వారు చెరువులల్లో, కాలువలల్లో స్నానానికి వెళ్లవద్దని సూచిం చారు. అంతేకాకుండావరి ధాన్యం కోతలు మొదల య్యాయి కాబట్టి రైతులు ఎవరుకూడా వరి ధాన్యాన్ని (వడ్లు) రోడ్ల మీద కుప్పలుగా కూడా పోయరాదని, రోడ్లపై ఆరబెట్టరాదని కోరారు. ఈమేరకు సూచనను పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సహకరించాలన్నారు. తమ సూచనను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు..



# పోగొట్టుకున్న ఫోన్ బాధితుడికి అందజేసిన పోలీస్‌లు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన సయ్యద్ ఇస్సాక్ అనే యువకుడు మొబైల్ స్మార్ట్ ఫోన్ పోగొట్టుకోగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేసి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితుడికి మహిళ కానిస్టేబుల్ స్వాతి అందజే శారు. కొద్దిరోజుల క్రితం ఇస్సాక్ తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈసందర్భంగా ఎస్ఐ వంశీ కృష్ణ మాట్లాడుతూ... మొబైల్ ఫోన్ దొంగిలించిన పోగొట్టుకున్న సెయిర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరి చేయడం జరుగుతుంది అని తెలిపారు.ఫోన్ వినియోగించే వారు తమ ఫోన్ లను జాగ్రత్తగా చూసుకోవాలని, కూర్చున్న చోటలేదా ఎవరికైనా ఇచ్చిన తర్వాత ఫోన్ మర్చిపో వడం జరుగుతుందన్నారు.తమ ఫోన్ ను భద్రంగా చూసుకోవాలని ఆయన సూచించారు.

TIMES OF VARTHA (24-03-24)f_times of varha main (13-2).qxd 3/24/2024 6:27 AM Page 6



# జాతీయోద్యమ వీరుల స్ఫూర్తితో మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం

### పిడిఎస్‌యు ఆధ్వర్యంలో కె.యు.లో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతి వేడుకలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కుల, మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా జాతీయోద్యమ వీరులైన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత పోరాడి, కుల మతోన్మాద విచ్చు కత్తుల నుండి దేశాన్ని రక్షించుకోవాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు పిలుపునిచ్చారు. శనివారం కాకతీయ విశ్వవిద్యాలయంలో షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ...

నాడు భారతదే శాన్ని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరిట దోచుకుంటే, నేడు భారత పాలకులైన బిజెపి ప్రభుత్వ సహకారంతో ఆదాని, అంబానీ, టాటా, బిర్లా లాంటి అనేక బహుళజాతి కంపెనీలు దేశ ఆర్థిక వ్యవస్థను దోచుకుంటు న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల మోడీ పాలనలో భారత రాజ్యాంగ లక్ష్యాలు, పౌరుల ప్రజాస్వామిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థలు, దేశ లౌకిక వ్యవస్థ పెను ప్రమాదంలో పడ్డాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. భిన్నత్వంలో ఏకత్వంలా కలిసిమెలిసి జీవిస్తున్న దేశ పౌరుల మధ్య ఎన్.ఆర్.సి, ఎన్.పి.పి లాంటి చట్టాలను తీసుకువచ్చి దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. భావి భారత పౌరులైన విద్యార్థుల మెదళ్లలో కుల, మత విష బీజాలు నాటేందుకు, విద్యారంగాన్ని పూర్తిగా కాషాయకరించేందుకు నూతన జాతీయ విద్యా విధానం 2020ని తీసుకువచ్చారని తెలిపారు. దేశంలోని విద్యార్థి, యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో, విశ్వవిద్యాలయాల్లో నాణ్యత ప్రమాణాలు పెంపొందించి, పరిశోధనలకు కావలసిన మౌలిక వసతులు కల్పించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వ సమాజ స్థాపన కోసం ప్రాణ త్యాగాలకు వెనుకాడకుండా ఉరికొయ్యలను ముద్దాడిన జాతీయోద్యమ వీరులైన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. యు. కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు అశోక్ కుమార్, రమేష్, కుమార్ రాథోడ్, ప్రశాంత్, కళ్యాణ్, మంగీలాల్, మౌనిక, శిరీష, సురేష్ రాథోడ్, కళ్యాణి, సంగీత, అనూష, పృథ్వి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై వర్ధన్నపేట పోలీసుల దాడులు

### ఆరు ట్రాక్టర్లు, ఇసుక తరలిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామ శివారులోని ఆకేరు వాగు, పరిసరాల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా, వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బృందం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన ఆరు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి, ఇసుకను తరలిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ఇకపై భవిష్యత్తులో అక్రమంగా ఇసుకను తవ్వినా, తరలించినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడులలో వర్ధన్నపేట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ నరసింహస్వామి మృతి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న జంగా నరసింహస్వామి(56) శనివారం రాత్రి హనుమకొండలోని మాక్స్ కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. శుక్రవారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు బయలుదేరిన సమయంలో ఆయన అస్వస్థకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మాక్స్ కేర్ హాస్పిటల్ కి తరలించగా, డాక్టర్లు పరీక్షించి, బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ ఉందని చికిత్స చేశారు. శనివారం రాత్రి నరసింహస్వామి చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీఓ ధనలక్ష్మి, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు సంతాపం తెలిపారు.

# ఘనంగా ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ జన్మదిన వేడుకలు



ప్రీతమ్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ ఎస్సి విభాగం నాయకులు



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఎస్సి విభాగం చైర్మన్ నగరిగారి ప్రీతమ్ పుట్టినరోజు వేడుకలను వర్ధన్నపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రీతమ్ పుట్టినరోజు వేడుకలకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సి విభాగం చైర్మన్ నరుకుడు వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కోసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీ ఎస్సి విభాగం చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసినందున ప్రీతమ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించడం సంతోషకరమని అన్నారు. అనంతరం హైదరాబాద్ లోని ప్రీతమ్ నివాసంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ ఎస్సి విభాగం జిల్లా చైర్మన్ నరకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎస్సి విభాగం నాయకులు మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జ రవీందర్ రెడ్డి, జిల్లా ఎస్సి విభాగం ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఎస్సి విభాగం మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి, ఎస్సి విభాగం మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, ఎస్సి విభాగం వర్దన్నపేట పట్టణ అధ్యక్షులు చెరుపెల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)..





నుంచి వెంకట్రామిరెడ్డి, సికింద్రాబాద్ నుంచి పద్మారావు గౌడ్, నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి, భువనగిరి నుంచి క్యామ మల్లేశ్ బరిలో ఉన్నారు.

# 9-12 సీట్లలో గెలుపు మనదే

(మొదటి పేజీ తరువాయి)..



సమావేశాల షెడ్యూల్, ఇన్ చార్జిల నియామకంపై కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. మీడియా, సోషల్ మీడియా వ్యూహంపైనా పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యేలు, కీలక నేతలు పార్టీని వీడిన చోట ఇన్‌చార్జీలను నియమించాలని నిర్ణయించారు. పార్టీ సమన్వయ బాధ్యతలను కేటీఆర్, హరీశ్‌లకు అప్పగించారు. స్వయంగా వివిధ మీడియా మాధ్యమాల్లో కేసీఆర్‌తో ప్రత్యక్ష ప్రసారాలు ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు. సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా ఎమ్మెల్సీ దండే విఠల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నియమించారు.

### రాబోయే కాలంలో ప్రాంతీయ పార్టీలదే హవా..

లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్రంలో కాంగ్రెస్ పని అయిపోతుందని.. కేంద్రంలో బీజేపీకి కూడా ఈసారి చివరి అవకాశం ఉండొచ్చని... భవిష్యత్తులో ప్రాంతీయ పార్టీలదే హవా అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభిప్రాయపడ్డారు. శనివారం ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో భేటీలో కేసీఆర్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్‌లో తన్నులాటలు మొదలయ్యాయని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని... కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇతరులు కూల్చే అవసరం లేదని, వాళ్లకు వాళ్లే కూల్చుకుంటారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నుంచి పోయేవాళ్లను పోనివ్వాలని.. బీఆర్ఎస్‌లో జెండా మోసిన వారికే ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఖైరతాబాద్ అసెంబ్లీ బాధ్యతలను మన్నె గోవర్ధన్ చూసుకోవాలని కేసీఆర్ సూచించారు. ఈ సమావేశంలో కేటీఆర్, ఎమ్మెల్యేలు తలసాని, మాగంటి గోపీనాథ్, ముఠాగోపాల్, కాలేరు వెంకటేష్, నాయకులు దాసోజు శ్రవణ్, మన్నెగోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ మన్నె కవిత తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా ఆకస్మిక తనిఖీలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




లోక్ సభ ఎన్నికల కోడ్ నిర్వహణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ శివారు డీసీ తండా వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్ పోస్ట్, రాయపర్తి మండలం కిష్టాపురం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్ పోస్టులను వరంగల్ సీపీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం చెక్ పోస్టు వద్ద సిబ్బంది నిర్వహిస్తున్న తనిఖీ తీరును సీపీ పరిశీలించారు. తనిఖీ సమయంలో ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అంబర్ కిషోర్ ఝా చెక్ పోస్ట్ నిర్వాహకులకు సూచించారు. ఈ తనిఖీల్లో వర్ధన్నపేట ఏసిపి నరసయ్య, సీఐ సూర్య ప్రకాష్, వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్, రాయపర్తి ఎస్సై సందీప్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బిల్లులు ఆపడం రాజ్యాంగ విరుద్ధం

(మొదటి పేజీ తరువాయి)..

అధికరణను ఉల్లంఘించడమేనని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పేర్కొంది.

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి వచ్చే నాలుగు బిల్లులను కేంద్ర ప్రభుత్వ సలహాతో రాష్ట్రపతి పెండింగ్‌లో ఉంచడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని కూడా కేరళ ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. అంతేగాక రాజ్యాంగంలోని 21వ అధికరణ కింద కేరళ ప్రజలకు లభించే హక్కులను హరించి రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన ప్రజా సంక్షేమ బిల్లుల ప్రయోజనాలు ప్రజలకు దక్కకుండా చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించింది. గత ఏడాది కూడా అనేక బిల్లులను ఆమోదించకుండా గవర్నర్ పెండింగ్‌లో పెట్టడాన్ని సవాలు చేస్తూ కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా నవంబర్ 20న గవర్నర్‌కు సుప్రీంకోర్టు నోటీసు జారీచేసింది.

# కవితకు మరో మూడు రోజుల కస్టడీ

(మొదటి పేజీ తరువాయి)..

కవిత, ఆమె కుటుంబ సభ్యులు ఒక చిన్న సమాచారాన్ని కూడా అం దించలేదన్నారు. ఆమె మేనల్లుడి వ్యాపార వివరాలు చెప్పాలని అడిగితే, తనకు తెలియ దని కవిత సమాధానం ఇచ్చారన్నారు. కవిత నివాసంలో సోదాల సందర్భంగా ఫోన్ సీజ్ చేశామని, కానీ ఆ వ్యక్తి (కవిత మేనల్లుడు) విచారణకు హాజరు కాలేదని కోర్టుకు నివేదించారు. కోర్టులో వాదనలు జరుగు తోన్న సమయంలోనే హైదరాబాద్‌లోని కవిత కుటుంబ సభ్యుల నివాసంలో సోదాలు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నేరపూరిత సొమ్మును కవిత మేనల్లుడి ద్వారా వినియోగించుకున్న విషయంలో సమీర్ మహేంద్రుతో కలిపి విచారణ జరపడానికి అప్లికేషన్ దాఖలు చేసినట్లు చెప్పారు. అయితే విచారణకు సంబంధించిన మరింత సమాచారం రాబట్టాల్సి ఉన్నందున మరో ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని జోసెబ్ విజ్ఞప్తి చేశారు. కానీ కోర్టు మూడు రోజులు మాత్రమే ఈడీ కస్టడీకి ఇచ్చింది

### బెయిల్ పై విచారణ జరపండి

ఈడీ కస్టడీ ముగిసిన రోజే బెయిల్ పిటిషన్ పై విచారణ జరపాలని కవిత తరపు సీనియర్ న్యాయవాది రాణా వాదనలు వినిపించారు. అరెస్టు చేసి, ఈడీ కస్టడీలో ఉన్న వ్యక్తి నుంచి కొన్ని పత్రాలను ఈడీ కోరుతుందని, అది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఆమెకు బెయిల్ మంజూరయ్యే వరకు అది సాధ్యం కాదని అన్నారు. మొదటి విచారణలోనే వివరణాత్మక వాదనలు వినిపించామన్నారు. ఈ వాదనలపై ఈడీ తరపు న్యాయవాది జోసెబ్ అడ్డుపడుతూ%ొ ా% వాటిని కోర్టు తిరస్కరించిందన్నారు. మరోవైపు రాణా వాదనలు కొనసాగిస్తూ.. కవిత తరపు బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోసారి అభ్యంతరం తెలిపిన జోసెబ్, ఆ అప్లికేషన్ పరిగణలోకి అనుమతించాల్సినది కాదని వాదించారు. అయితే రాణా తన వాదన వినిపిస్తూ ఈడీ కస్టడీ, జ్యూడిషియల్ కస్టడీలో ఉన్నా బెయిల్ పిటిషన్ దాఖలు చేసే అధికారం తమకుందన్నారు. ఈ పిటిషన్‌పై సమాధానం ఇవ్వడానికి ఈడీకి 5 రోజుల సమయం సరిపోతుందన్నారు. ఇరువైపులా వాదనలు విన్న ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా%ొా% తీర్పును రిజర్వ్ చేశారు. ఈ సందర్భంగా.. కవిత ఇద్దరు పిల్లలు కోర్టులోనే ఉన్నందున%ొా% కవితతో మాట్లాడేందుకు వారికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఇందుకు న్యాయమూర్తి అనుమతించారు.